విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 19, ఫిబ్రవరి 2025



ఏడు టీఎంసీలకు పడిపోయిన నీటిమట్టం

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు రిజర్వాయర్ లో నీటిమట్టం ఏడు టీఎంసీలకు పడిపోయింది. వెలుగోడు రిజర్వాయర్ లో పూర్తిస్థాయి నీటిమట్టం 868.5 అడుగులు, నీటినిల్వ సామర్థ్యం 16.95 టీఎంసీలు కాగా, మంగళవారం నాటికి రిజర్వాయర్ నీటిమట్టం 846.44 అడుగులు, 7.4 3 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వన్ ఆర్ తూము ద్వారా 30 క్యూసెక్కులు, వన్ ఎల్ తూము 10 క్యూసెక్కులు, గాలేరు ద్వారా 15 క్యూసెక్కులు, మద్రాసు కాల్వ ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 85 క్యూసెక్కుల నీరు లాస్ అవుతుంది. ప్రాజెక్టు మద్రాసు కాల్వ మిగిలిన లైనింగ్ పనులను చేపట్టేందుకు నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు.

గెస్ట్ లెక్చరర్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ పరిధిలోగల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సబ్జెక్టుకు సంబంధించి గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఇంద్రావతి తెలిపారు. కంప్యూటర్ సబ్జెక్టులో ఏడాది పాటు అనుభవం, పిహెచ్డి చేసిన వారు, నెట్ సేట్‌లో 50శాతం మార్కులు సాధించి పీహెచ్‌డీ చేసిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 25న నిర్వహించే డెమోక్లాస్‌కు ఒరిజినల్ విద్యార్హత పత్రాలను తీసుకుని హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి

విశాలాంధ్ర - కొత్తపల్లి: రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం కొత్తపల్లి లో ఆత్మకూర్ ఏడి ఆంజనేయతో కలసి పంట పొలాల్లో తిరిగి పంటల పరిస్థితుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న రైతు సేవా కేంద్రం నందు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని తెలిపారు. జడ్పీటీసి సోమల సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, పశు వైద్యాధికారి భువనేశ్వరి, సహాయ సెరికల్చర్ అధికారి లింగమూర్తి, మండల టిడిపి నాయకులు శివారెడ్డి లింగస్వామి గౌడ్ వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ రైతు సేవ కేంద్ర సిబ్బంది శివకృష్ణ, జహీద్, శేష రైతులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ద్వారా రక్తం అందుబాటులో ఉంచుతాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం త్వరలో రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్‌లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనిరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాం రెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిటీ ఎన్నికని పెన్నిధి అని వైద్య పరంగా ఆపదలో ఉన్నవారు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధిత కుటుంబాలకు మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చాగలమర్రి మండలం మద్దూరు గ్రామనికి చెందిన మాధం లక్ష్మీదేవికి రూ.60 వేలు, జమ్ములదిన్నె రామ సుబ్బమ్మకు రూ.45 వేలు విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ఎమ్మెల్యే కోట్ల దంపతులు

విశాలాంధ్ర- ప్యాపిలి: మండల పరిధిలోని ఎస్.కొత్తూరు లో వెలిసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మంగళవారం పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకృష్ణ, ఆలయ అర్చకులు కిట్టయ్య స్వామి,రోహిత్ స్వామి, సుబ్బయ్య స్వామి ఆలయ మర్యాదలైన పూర్ణ కుంభంతో స్వాగతం పలికి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామికి అభిషేకములు అర్చనలు విశేష పూజలు వారు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపం నందు కోట్ల దంపతులను పూలమాల శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదములు అర్చకులు అందజేశారు. ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, ఎస్సై రమేష్, ఏఎస్ఐ రఫీ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: అందరి సహకారంతోనే మేజర్ గ్రామ పంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కోవెలకుంట్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ తెలిపారు. మంగళవారం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలక వర్గ సభ్యులు, అధికారులతో సర్పంచ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అధికారులు, ప్రజలు, పాలకవర్గ సభ్యుల సహకారంతోనే గ్రామపంచాయతీ అభివృద్ధి చెంది ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం తాము ఢిల్లీలో ప్రశంసా పత్రము ను అందుకోవడం జరిగిందని తెలిపారు. కోవెలకుంట్ల పేరు ఢిల్లీలో వినిపించడం ఎంతో గర్వకారణం అన్నారు. గ్రామ పంచాయతీకి సహకారం అందించిన అధికారులకు, ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి తాము ఎప్పుడూ వెనకాడబోమని ఆమె తెలిపారు. తాము ఏ అధికారి మీద ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయలేదని ఎవరికీ ఫిర్యాదు చేయవలసిన అవసరం లేదన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులు సర్పంచ్ మెట్ల సరళను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, జీసిఆర్ సుధీర్ రెడ్డి, ఈవో ప్రకాష్ నాయుడు, పాలకవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, కెనరా బ్యాంక్ రీజనల్ హెడ్ సుశాంత్ కుమార్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.వెంకటరమణ, కేడీసీసీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరు లో కొంతమేర ప్రగతి సాధించారని, పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని కూడా మార్చి 15వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పిఎంఈజిపి, ముద్ర లోన్స్ తదితర పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నారని నిర్దేశిత లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చేతివృత్తుల వారికి శిక్షణ ఇస్తున్నామని సంబంధిత వ్యక్తులందరికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ బిసి రుణాల మంజూరుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నిటినీ పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణా లను అందించి తోడ్పాటు ఇవ్వాలన్నారు. నాబార్డ్ ద్వారా 2025-26కు సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- నంద్యాల అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోరారు. మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి డి.శ్రీని వాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించాలన్నారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలన్నారు. ప్రైవేట్ కంపెనీ, ఏజన్సీలకు అప్పగించ కుండా అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లో ఎన్కాష్మెంట్, మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణఅధ్యక్ష కార్యదర్శులు రంజిత్, ప్రతాప్, మస్తాన్, శివరాముడు, నాయకురాలు చిట్టెమ్మ, చిన్నమ్మ, రాణి, వరలక్ష్మి, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలి : మంత్రి

విశాలాంధ్ర-బనగానపల్లె: యాగంటి ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం యాగంటి క్షేత్రం నందు ఈనెల 25, 26,27 జరుగు శివరాత్రి బ్రహ్మోత్సవాలు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆలయం చేరుకోగానే ఆలయ ఈవో బి.చంద్రుడు, ఆలయ పండితులు, అధికారులు, సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కలివించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో భక్తులకు లడ్డు వితరణ, ఏసీ ఏర్పాటు చేస్తానన్నారు. భక్తులకు బ్రహ్మోత్స వాల సందర్భంగా 25,26,27 తేదీలలో టోల్ గేటును రద్దు చేయాలని ఆలయ ఈవోకు సూచించారు. అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, శంకేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ బాలి రెడ్డి, భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ బి.నారా యణ రెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ, అర్బన్, రూలర్ సీఐలు ప్రవీణ్ కుమార్, మంజు నాథరెడ్డి, ఎస్సై దుగ్గిరెడ్డి, ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, ఆర్ అండ్ బిడిఈ సునీల్ కుమార్ రెడ్డి, ఏఈ ఉసేని, హౌసింగ్ ఏఈ బాల చంద్రుడు, ఏపీఎం తిరుపాల్ రెడ్డి ఈఓఆర్డి సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

దారుల్ ఉలూమ్ తోయ్యిబా మదరస వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని నందమూరి నగర్ మార్గంలో నున్న దారుల్ ఉలూమ్ తోయ్యిబా మదరస వార్షికోత్సవ వేడుక భక్తిమయంగా, ఆధ్యాత్మిక ఛాయలతో, విశేషమైన పవిత్రతతో జుమ్మా మస్జిద్ మర్కజ్ నందు నిర్వహిం చారు. ఈ దివ్య కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై, అల్లాహ్ వచనాన్ని హృదయంలో నిలుపుకుని, పవిత్ర ఖురాన్‌ను సంపూర్ణంగా కంఠస్థం చేసుకుని 'హాఫిజ్' పట్టా పొందిన విద్యార్థులను ఘనంగా అభినందించారు. విచ్చేసిన ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు పవిత్ర ఖురాన్ గొప్పతనాన్ని, మానవ జీవనంలో దీని ప్రాముఖ్యతను వివరించారు. ఖురాన్ అంటే కేవలం గ్రంథం కాదు, యావత్తు మానవాళి జీవితానికి మార్గదర్శకమన్నారు. దీన్ని హృదయంలో మోసే హాఫిజ్‌లు నిత్య దివ్యజ్యోతుల వంటి వారని, వారి కష్టం, శ్రమ, భక్తి ఇవన్నీ ముస్లిం సమాజానికి గొప్ప ఆస్తి అన్నారు. ఈ పవిత్ర వేడుకలో వేలాది మంది ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన అదనపు జిల్లా జడ్జి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఉప కారాగారాన్ని ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్వి వీఎస్ మురళీకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులోని వసతులు, పరిసరాలను తనిఖీ చేశారు. అనంతరం జైలులోని ముద్దా యిలతో మాట్లాడారు. ముద్దాయిలకు న్యాయవాది ఉన్నారా లేదా అని ఆరా తీశారు. ఆర్థిక స్తోమత లేకుండా న్యాయవాదిని నియమించుకోలేని వారికోసం ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ జైల్లో ఏదైనా సమస్యలు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ లోని న్యాయవాది ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు ఇంచార్జ్ సువరిండెంట్ యోగేష్ కుమార్ పాల్గొన్నారు.

పశుగణన సర్వేను త్వరతగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - రుద్రవరం: పశు గణన సర్వేను, త్వరితగతిన పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమణయ్య అన్నారు. మంగళవారం శిరివెళ్ల, గోవిందపల్లి, చిన్నకంబలూరు, రుద్రవరం, ముత్తలూరు గ్రామాలలో చేపట్టిన పశు గణన సర్వేను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చేపట్టిన పశు గణన సర్వే ఈనెల చివరి నాటికి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈయన వెంట ఏడి గిడ్డయ్య, పశు వైద్యాధికారి మనోరంజన ప్రతాప్, సిబ్బంది ఉన్నారు.

ఉద్యానవన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పరిధిలోని శ్రీ ఓంకారేశ్వర వెజిటేబుల్ నర్సరీ జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఉద్యానవన పంటలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు గాను నర్సరీలో చేపడుతున్న మొక్కలను పరిశీలించి రైతు జింకల నారాయణను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించకుండా ఆర్గానిక్ రీసెర్చ్ సెంటర్ లో తయారైన వేస్టు డికంపోజర్ వినియోగించి విజిటేబుల్స్ మొక్కలు మరియు రకరకాల పూల మొక్కల ద్వారా శ్రీ ఓంకారేశ్వర నర్సరీ మేనేజర్ మరియు రైతు జింకల నారాయణ అధిక దిగుబడులు సాధించడం ప్రశంసనీయమన్నారు. ఉద్యానవన పంటల ద్వార వాణిజ్య పంటలు అవసరమయ్యే మొక్కలను పెంచుతూ మంచి దిగుబడులకు కారణమవుతున్న రైతు నారాయణ చేస్తున్న ఉద్యాన వన వ్యవసాయ విధానాన్ని కలెక్టర్ అభినందించారు. నర్సరీలో ఉన్న రకరకాయ కూరగాయల మొక్కలను పూల మొక్కలను అడిగి తెలుసుకుని, చామంతి సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వైట్, ఎల్లో కలర్స్ చామంతి పూల మొక్కలను, కొబ్బరి తొక్కలో విత్తనం వేసి పూల మొక్కలుగా పెంచి, ఉద్యానవన పంటలుగా మార్చడం ఆహ్లాదకరమైన వాతావరణం అద్వితీయం అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ ఎడి నాగరాజు, హెచ్ఓ దివ్య పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీపై ఎమ్మెల్యే కోట్ల ఆరా

విశాలాంధ్రబీ-బేతంచర్ల: సిమెంట్ ఫ్యాక్టరీపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం సిమెంట్ నగర్ లో ఉన్న గెస్ట్ హౌస్ నందు ఆరా తీశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్, నిర్వాహకుల తీరుపై, ఫ్యాక్టరీలో పని చేస్తున్న సిబ్బంది, అసంతృప్తిగా ఉండడం, దాదాపుగా మూడు నెలల నుండి ఫ్యాక్టరీ కార్యకలాపాలు నిలిచిపోవడంతో, ఎమ్మెల్యే కోట్ల వివరాలు సేకరించారు. ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నిలదీయడంతో, తదుపరి కార్యకలాపాలపై కొంత సమయం ఇవ్వాలని ఎమ్మెల్యే కోట్ల విన్నవించారు. ఇచ్చిన గడువు ముగిసే లోపల ఫ్యాక్టరీ,,పనులు పున:ప్రారంభం కావాలని లేని పక్షంలో, ఫ్యాక్టరీని తమ స్వాధీనం లోకి తెచ్చుకొని కార్మికులకు, స్థానికులకు, ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాన్నామని, ఫ్యాక్టరీ కార్యకలాపాలపై వచ్చే అపోహలపై, ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే కోట్ల స్థానికులకు అభయం ఇచ్చారు. వీటితోపాటు నేషనల్ హైవే అయిన 340బీ పనులు వేగవంతంగా జరుగుతుండడంతో, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు నెలకొనడంతో బేతంచెర్ల, కర్నూలు రహదారిని తాత్కాలికంగా మూసివేసి,రహదారిని మళ్లించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వాహనదా రులు

బుగ్గనపల్లి సిమెంట్ నగర్, తమ్మరాజు పల్లె మీదుగా వాహనాలు మళ్లిస్తున్నామని, ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించుకోవాలని కోట్ల తెలిపారు. ఎంపీడీవో పజిల్ రెహ్మాన్, ఫ్యాక్టరీ విపి శ్రీనివాసులు, హైవే ప్రాజెక్టు మేనేజర్ జయరాం, టిడిపి మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర- నందికొట్కూరు: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆలిండియా ఒలంపియాడ్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్ష నందు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు దీవ, డీన్ ఉమా మహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ చాటిన 70 మంది విద్యార్థుల్లో 8 మంది విద్యార్థులు నగదు, మెరిట్ సర్టిఫికెట్స్ 37 మంది విద్యార్థులు మెడల్స్ సర్టిఫికెట్స్ 25 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లను అందుకొని, శ్రీ చైతన్య పాఠశాల సత్తా చాటారని అన్నారు. ఒలంపియాడ్ పరీక్ష అనేది విద్యార్థుల ప్రతిభ ప్రపంచ స్థాయిలో శిఖరాలను చేరడంలో సహాయం చేస్తుందన్నారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరి, ప్రిన్సిపాల్ దీప, కోఆర్డినేటర్ రమణయ్య, డీన్ ఉమామహేశ్వర రావు, ఏవో గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నేడు మంత్రి బీసీ మండలానికి రాక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బుధవారం కొలిమిగుండ్ల మండలానికి రానున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ కేంద్రాన్ని ఉదయం 10 గంటలకు మంత్రి బిసి ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రారంభోత్సవానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సొదరదిన్నే ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండల పరిధిలోని సొదరదిన్నె గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేసే ఎ.మాబు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొదర దీన్నేలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసే ఎ.మాబు తన వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా తాను రాజీనామా చేశాడని తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని ఉన్నత అధికారులకు పంపినట్లు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు.

ఆటోమొబైల్, ఆయిల్ అసోసియేషన్‌ను ప్రారంభించిన ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలో రోజకుంట ఏరియాలో ఆటో మొబైల్, ఆయిల్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణంలో గత కొద్ది సంవత్సరాలుగా పదుల సంఖ్యలో ఆటోమొబైల్, ఆయిల్ వ్యాపారాలు నిర్వహిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ చాలామంది ప్రజలు ఉన్నారన్నారు. కానీ వీరికి అసోసియేషన్ లేకపోవడంతో వీరి కష్టాలు ఎవరికీ చెప్పుకోవాలని తెలియక వీరంతా కలిసి ఓ నిర్ణయం తీసుకొని అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కబీర్ అహ్మద్, 39వ వార్డు టిడిపి ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్, అడ్వకేట్ ఖలీల్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బచ్చు ఆనంద్, సెక్రటరీ ముల్లా అబ్దుల్ అజీస్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షలకు రెండు కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డోన్ డిప్యూటీ డిఇఓ, కోవెలకుంట్ల ఎంఈఓ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 520 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారని, వీరు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడానికి కోవెలకుంట్లలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో 280 విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 240 విద్యార్థులకు ఈ రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో వెలసిన గణపతి, వీరభద్రస్వామి, ఆంజనేయస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వస్వామి, సాయిబాబా స్వామి ఆలయాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పశుపోషకులు పులి చిన్న ఓబులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 జతల వృషభాలు ఈ పోటీలలో పాల్గొన్నాయన్నారు. గెలుపొందిన వాటికి ప్రథమ బహుమతి షైన్ ద్విచక్రవాహనం చక్రంబీడీ షబ్బీర్, ద్వితీయ బహుమతి షైన్, ద్విచక్రవాహనం మూడురాళ్ళపల్లెకు చెందిన మోహన్‌రెడ్డి,రామాంజనేయరెడ్డి, మూడవ బహుమతి రూ.40వేలు కేఎంఆర్ ట్రేడర్స్ రఫి, నాల్గవ బహుమతి రూ.30వేలు మదిరేపల్లె వెంకటమోహనరెడ్డి, ఐదో బహుమతి రూ.20వేలు సూర్యనారాయణ రెడ్డి,ఎంపీడీఓ ప్రొదుటూరు, ఆరవ బహుమతి రూ.15 వేలు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి,ఏడవ బహుమతి గ్రోమోర్ రఫి అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొని బహుమతి పొందని ప్రతి జతకు ప్రోత్సాహక బహుమతిగా రూ.5వేలు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వహకులు పాల్గొన్నారు.

ఒట్టిపోయిన చెరువులు

గ్రామాల్లో అడుగంటుతున్న భూగర్భ జలాలు
వేసవికి ముందే తలెత్తుతున్న తాగునీటి సమస్యలు
మండలంలో వెంటాడిన వర్షాబావ పరిస్థితులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని చెరువులన్నీ నీటి జాడలు లేక ఎడారులను తలపిస్తున్నాయి. వేసవి ప్రారంభానికి ముందే చెరువులని ఒట్టిపోవడంతో భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతున్నాయి. గతేడాది మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో నీటి కోసం కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో వ్యవసాయ బోర్లు పనిచేయక పంటలను కాపాడుకోవడానికి రైతన్నలు తీవ్ర కష్టాలు పడుతున్నారు. గత వర్షాకాలంలో సరైన వర్షలు లేక ఆయా గ్రామాల పరిధిలో వంకలు వాగులు వెలవెలపోయాయి. దీంతో చెరువులలోకి వర్షపు నీటి చేరికలు లేక నాడే గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నాయి. మండలంలోని అతిపెద్ద చెరువు తిమ్మనాయునిపేట చెరువు తో పాటు సద్దల వెంకన్న చెరువు, దయ్యాల చెరువు, సిలార్ చెరువు, నల్ల, ఎర్ర చెరువులు, హనుమంతగుండం చిన్న చెరువు పెద్ద చెరువులు ఎడారులను తలపిస్తున్నాయి. దీంతో సమీప గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. రాబోయే ఈ వేసవిలో గ్రామాలలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశలు ఉన్నాయి. అవుకు రిజర్వాయర్ నుండి అయా గ్రామాలకు త్రాగునీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్లు ఉన్నప్పటికీ సరైన పర్యవేక్షణ లేక త్రాగునీటి ఎద్దడిని నివారించలేక పోతున్నది. జిల్లాలోని అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే మండలాల్లో కొలిమిగుండ్ల ఒకటి.

మరిన్ని వార్తలు E-

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటిస్థలం మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ నగర కార్యాదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సీఆర్ భవన్‌లో ఇంటి స్థలాల లబ్దిదారుల సదస్సు జరిగింది. ఈ సదస్సు నుద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా మా ప్రభుత్వ వస్తే రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని పేద ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. గద్దె నెక్కిన తర్వాత ఇప్పుడు పేదలకు ఇచ్చే రెండు సెంట్లు స్థలం కి అనేక రకాల షరతులు పెట్టి ఇస్తామంటే సరైన పద్ధతి కాదని, ఎలాంటి షరతులు లేకుండా పట్టణ ప్రాంతంలోని పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలోని పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలన్నారు. ఈ స్థలాలు కూడా ప్రజలు కు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో స్థలాలు చూపాలని, నగరాలకు సుదూర ప్రాంతాల్లో కాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి ఇల్లు కట్టుకోవాలంటే రూ.10 నుండి రూ.20 లక్షల దాకా ఖర్చవుతుందని ప్రభుత్వం ఇచ్చే నాలుగు లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోదన్నారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నాలుగు లక్షల రూపాయలను ఐదు లక్షలకు పెంచి ఇసుక, సిమెంటు, స్టీలు, ఫ్రీగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పేద ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి ఇవన్నీ కూడా హామీలు హామీలుగానే మిగిలిపోయే పరిస్థితి ఉన్నదన్నారు. పేద ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను పసిగట్టి ఎప్పటికప్పుడు ఆందోళన చేపట్టి హక్కులను సాధించుకునే దానికోసం ఎర్రజెండా చేతపట్టి పోరాటాలకు సిద్ధం కావాలని సదస్సులో పాల్గొన్న మహిళా సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి రెడ్డి, నగర కార్యదర్శి భారతి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బీసన్న, అన్వర్, నల్లన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ బాష, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర, నగర కార్యదర్శి కుమార్ రాజా, ప్రజానాట్యమండలి నగర అధ్యక్ష కార్యదర్శులు శీను, శివ, పార్టీ ప్రజాసంఘాల బాధ్యతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఇండ్ల స్థలాల లబ్ధిదారుల నగర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

అభివృద్ధి, సంక్షేమ పాలనలో ముందుకు వెళ్తున్నాం

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భంగా పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆలోచనతో అటు పోలవరం ఇటు అమరావతి మౌలిక సదుపాయాలకు సంబంధించిన రోడ్ల మరమ్మతుల పనులు అన్నిటిలోనూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో

రాణించాలన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న పత్తికొండ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో నిర్వ హించడం అభినందనీయమని ఎమ్మెల్యేను అభినందించారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడుతూ యువకులలో, విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే విధంగా సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు. తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ టాస్ వేసి మంత్రి, పత్తికొండ శాసనసభ్యులు, ఎస్పీ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ మంత్రి కేఈ. కృష్ణ మూర్తి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మంత్రా లయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, స్థానిక నాయకులు బత్తిన వెంకట రాముడు, సాంబశివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర పాల్గొన్నారు.

కేవీ సుబ్బారెడ్డి కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యు కేషన్: డాక్టర్ కేవీ సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు ఆర్.నాగేంద్రరెడ్డి డాక్టరేట్ పొందినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి కరస్పాండెంట్ ఎస్.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ కన్నా కుమార్ తెలిపారు. కర్నూలు నగరానికి చెందిన ఆర్.నాగేంద్రరెడ్డి రాజస్థాన్‌లోని అల్వార్ సన్రైజ్ విశ్వ విద్యాలయం గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మనీష్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో ఫ్లూయిడ్ డైనమిక్స్‌లో హార్ట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ హన్ ఆన్ స్టడీ ఎంహెచ్డి ఫాలో త్రౌట్ ప్రొస్ మీడియం బిట్వీన్ ఇన్ఫినిటీ వెరిఫికేషన్ ప్రాసెస్ ప్లాట్స్ అనే అంశంపై విస్తృతమైన పరిశోధన చేయడంతో పీహెచ్డి డిగ్రీని పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు. గత ఎనిమిదేళ్ల అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ పరిశోధనపై మక్కువతో ఈ అంశంపై పరిశోధన చేశానని, తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని ముద్దట మాగిలో 22, 23 తేదీలలో జరిగే సిద్ధ లింగప్ప స్వామి రథోత్సవం సందర్భంగా ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తామని మార్లమడికి సర్పంచ్ ఎంకప్ప అన్నారు. గ్రామంలో మంగళవారం దీపాలను కార్మికులతో బిగించారు. గ్రామం చీకటి లేకుండా అన్ని విద్యుత్ స్తంభాలకు దీపాలు బిగించామ తెలిపారు. తాగునీరు సక్రమంగా అందించడానికి చర్యలు చేపట్టామని, రథోత్సవంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూస్తామని అన్నారు. డ్రైనేజీలో నిండిపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, బీచింగ్ పౌడర్ చల్లామని, మురికి నీటిలో దోమల లార్వాలు దించకుండా మందులు పిచికారి చేశామని అన్నారు. దోమల బెడద నివారణకు ఫాగింగ్ చేశామని ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతపరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఛాన్స్‌లర్‌గా డాక్టర్ వెంకట బసవరావు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ఇంచార్జీగా ఎన్‌టీకే నాయక్ విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా ప్రభుత్వం వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ వెంకట బసవరావును రాయలసీమకు యూనివర్సిటీకి నియమించింది. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ కెమికల్ ఇంజ నీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ నియామకాలలో కర్నూలుకి వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ వెంకట బసవప్ప నియమితులయ్యారు.

శవమై తేలిన తిరుమల్ రెడ్డి

విశాలాంధ్ర – మద్దికెర: మద్దికెర గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి గత కొన్నేళ్ల నుండి అనంతపురం జిల్లా గుంతకల్ మండలం నందు నివాసం ఉంటూ యూట్యూబ్ ఛానల్ నందు పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం వ్యవసాయ పనులు నిమిత్తం పొలానికి వెళ్లి వస్తుంటే బైకు, మొబైల్ ఫోన్, చెప్పులు కసాపురం సమీపంలో చిందరవందంగా పడి ఉండడంతో ఆ దారిలో వెళ్లే రైతులు అతని కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాపా, లేదా హత్య అనేక కోణాలలో ఎంక్వైరీ మొదలుపెట్టారు. మంగళవారం ఉదయం కసాపురం సమీపంలో హంద్రీనీవా కాలువలో శవమై తేలాడు. గజ ఈతగాళ్ళ సహాయంతో మృతదేహాన్ని పోలీసులు బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఈ ఘటనపై పోలీసులు పలు కోణాల్లో విచారణ ముమ్మరం చేపట్టారు.

పిల్లలను ఆటపాటలతో చదివించండి

విశాలాంధ్ర – హొళగుంద: హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ఎల్ఎన్, సాల్ట్ శిక్షణా తరగతులను ఎంఈఓ-2 జగన్నాథం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నా నుండి ఐదేళ్లలోపు ఉన్న బాలబాలికలకు అంగన్వాడీ టీచర్లు ఆటపాటలతో చదివించాలని కోరారు. సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూర్వ ప్రాథమిక విద్య ప్రాధాన్యం పెంచడంపై డిఆర్పిలు శిక్షణ ఇస్తారని అన్నారు. అంగన్వాడి టీచర్లు విధులకు సక్రమంగా హాజరై పిల్లల చదువుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఎవరు నిర్లక్ష్యం చెయ్యొద్దని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తును నిర్ధారిస్తాయని పిల్లల చదువుకు అంగన్వాడి కేంద్రాలు పునాది లాంటిదని అన్నారు. అందువల్ల పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. 29 మంది అంగన్వాడీ కేంద్రలోని అంగన్వాడీ టీచర్లకు శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్పీలు శిభారాణి, పంపాపతి, ధనుంజయ, శేఖరప్ప, అంగన్వాడీ టీచర్లు ఈరమ్మ, పరిమళ, ఎల్లమ్మ మేనకారాణి, శారద పాల్గొన్నారు.

గోల్డ్ మైనింగ్ సంస్థ కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -తుగ్గలి: గోల్డ్ మైనింగ్ సంస్థ కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి పగిడిరాయి సమీపాన ఉన్న దొన దగ్గర ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూల్ పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం పత్తికొండ ఆర్‌డిఓ భరత్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నభిరసూల్, జిల్లా సమితి సభ్యుడు రోళ్లపాడు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సుల్తాన్ లు మాట్లాడుతూ గోల్డ్ మైనింగ్ సంస్థ

చుట్టుపక్కల ఉన్న గ్రామాలను పరిగణలోకి తీసుకొని కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. తుగ్గలి మండలంలో నిరుద్యోగులకు 75శాతం ఉద్యోగ అవకాశం కల్పించాలని ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వారికి విద్య వైద్యం కల్పించాలన్నారు. ఇక్కడ విదులు నిర్వహిస్తున్న వారిచే వెట్టి చాకిరి చేస్తున్నారన్న వినికిడి వినిపిస్తుందన్నారు. అలాంటిది జరగకుండా యాజమాన్యం జాగ్రత్త వహించాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వారి భూములకు ప్రస్తుతం నడుస్తున్న రేటును నిర్ణయించి, రైతులకు చెల్లించాలన్నారు. ఇవన్నీ నెరవేర్చకపోతే పెద్ద ఎత్తుగా ఉద్యమాలు లేవదీస్తామని హెచ్చరించారు.

ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండి, పిల్లలను చదివించండి

విశలాంధ్ర – కోసిగి : ఫ్యాక్షన్‌కి దూరంగా ఉండి పిల్లలను బాగా చదివించుకుని, మంచి భవిష్యత్తును అందించాలని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన కోసిగి,కౌతాళం పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. అనంతరం స్టేషన్లో తనిఖీ చేసి, రికార్డులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండి పిల్లలను చదివించి మంచి భవిష్యత్తును అందించాలన్నారు. ఎల్లమ్మ జాతరలో పోలీస్ అధికారుల విజయవంతం చేశారని అధికారులు సంతృప్తి చెందారు. స్టేషన్ల పరిసరాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్రబాబు, కోసిగి సిఐ మంజునాథ్, కోసిగి, పెద్దకడబూరు ఎస్సైలు చంద్రమోహన్, నిరంజన్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైటీపీఎల్ విజేతగా యశోద జట్టు

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు టెన్నిస్ బాల్ ప్రీమియర్ లీగ్ విజేతగా ఎమ్మిగ నూరుకు చెందిన యశోద 11 జట్టు నిలిచింది. రన్నర్‌గా మహేంద్ర ఫ్రెండ్స్ జట్టు గెలిచింది. మూడో బహుమతిని జాలి యంగ్ స్టార్స్ గెలుపొందింది. మంగళవారం స్థానిక వీవర్స్ కాలని గ్రౌండ్ లో వైటిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా హోరాహోరీగా సాగింది. తుది పోరులో యశోద 11 జట్టు మొదటి విజేతగా నిలిచి రూ.50 వేలు బహుమతిను అందుకుంది. మహేంద్ర ఫ్రెండ్స్ జట్టు రన్నర్‌గా నిలిచి రూ.30 వేలు గెలుచుకుంది. జాలీ యంగ్ స్టార్స్ జట్టు 3 స్థానంలో గెలుపొంది రూ.20 వేల బహుమతిని అందుకుంది. 15 రోజులు పాటు జరిగిన పోటీలలో 9 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి, ఏపియుడబ్ల్యూజే ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బి.శ్రీనివాస నాయుడు, మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దోమ భీమేష్, కానిస్టేబుల్ మల్లేష్‌లు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అగ్రహారం విజయ్ కుమార్ రెడ్డి, బుల్లెట్ టీమ్ జట్టు అంజి నాయుడు, కుద్దుస్, రంగా, ఆసీఫ్, దస్తగిరితో పాటు క్రీడాకారులు వంశీ పాల్గొన్నారు.

మండలంలో జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర -గోనెగండ్ల: స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు అంగన్వాడి ఉపాధ్యాయులకు మంగళవారం ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంను మండల విద్యా శాఖ అధికారి జి.రామాంజనేయులు, నీలకంఠల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సమగ్ర శిక్షణ ఎపిసి అధికారి టి శ్రీనివాసులు, పాల్గొని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మంగళవారం నుండి ఈ నెల 25వ తేదీ వరకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్‌ను ప్రారంభించారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షహీన పర్వీన్, వైస్ ప్రిన్సిపల్ పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జరీనా బేగం, రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, శిక్షణ ఉపాధ్యాయులు గోవర్ధన్, నాగరాజు, షఫీ పుల్లాలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయండి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్ వద్ద సూపర్ సిక్స్- సూపర్ ఫ్లాప్ థాళిబజావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిలాని బాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. నిద్రపోతున్న ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేపాలని థాళిబజావో కార్యక్రమం చేపట్టడమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయినా ఇంతవరకు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అమలు కాని హామీలు ఇచ్చి అందల మెక్కిందని విమర్శించారు. 9 నెలలు అవుతున్న ఉచిత బస్సు హామీ ఏమైందని, సంవత్సరానికి, మూడు సిలిండర్లు అన్నారు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. ముందుగా కలెక్టరేట్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్లేట్లను, గరిటలతో వాయిస్తూ సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాఫ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం.కాశీం వలి, బి.క్రాంతి నాయుడు, యు.లక్ష్మీనారాయణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సి బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు మంజూరుపై హర్షం

విశాలాంధ్ర – ఆదోని క్రైం: రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మసీదుల్లో ఇమామ్, మౌజన్‌లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయడం పట్ల టిడిపి ఏపీ మైనార్టీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ హర్షం వ్యక్తం చేసారు. ఈఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మసీదులలో ప్రార్థనలు నిర్వహించే ఇమామ్, మౌజన్ లకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 2024 ఏప్రిల్ నుంచి పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలు సుమారు రూ.45 కోట్లు విడుదల చేసి వారిలో ఆనందం నింపారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముస్లింల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని అధికశాతం ముస్లిం సోదరులు అభిప్రాయపడుతున్నారని తెలిపారు.

కీటక జనిత వ్యాధుల నివారణపై శిక్షణ

విశాలాంధ్ర – కర్నూల్ వైద్యశాల: కర్నూలు వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నందు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి.శాంతికళ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మలేరియా డెంగు చికెన్ గున్యా తదితర కీటక జనిత వ్యాధులపై పునఃచరణ శిక్షణ కార్యక్రమం జరిగినది. డాక్టర్ పి.శాంతికళ మాట్లాడుతూ జిల్లా నందు పట్టణ ఆరోగ్య కేంద్రాల నందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ప్రాంతాల ప్రజలలో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విద్య బోధన చేయాలన్నారు. డాక్టర్ డి శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – నందవరం: మిరప రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తా అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం హాలహర్వి గ్రామంలో మిరప రైతులతో మాట్లాడారు. రైతులు ఎన్ని సార్లు నష్టాలు వచ్చిన ఒకే పంటను సాగు చేయడం నష్టాల పాలు అవుతున్నారని, పంట మార్పిడి చేయడం ద్వారా పంట దిగుబడితో పాటు అంటే దిగుబడి వస్తుందన్నారు. మిరపకు మద్దతు ధర ఇవ్వాలని సియం, ఆయా శాఖ మంత్రులకు వివరించి, అసెంబ్లీలో మాట్లాడుతా అని అన్నారు. మిరప రైతులు ఉన్నారో లెక్క వేసి, కలెక్టర్‌కు నివేదిక అందించాలన్నారు. ఎమ్మిగనూరు మార్కెట్, గోనెగండ్లలో ఏసీ స్టోర్ గోడౌన్ ఏర్పాటు చేస్తామని, మిరపపై రైతులకు అవగాహనా కల్పించాలని, రైతులకు కూటమి ప్రభుత్వంలో సాగునీరు పుష్కలంగా అందిస్తున్నామని, దీంతో పంట దిగబడి ఎక్కువగా రావడంతో సరైన ధర పలకడం లేదన్నారు. హార్టికల్చర్ వైపు రైతులను మళ్లించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు అయిల్ పామాకు పంటను సాగుచేస్తే 3సంవత్సరాలు ప్రభుత్వం హెక్టర్ కు రూ.10,500లు రాయితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మహమ్మద్ ఖాద్రి, హార్టికల్చర్

శ్రీవాణి, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరసప్ప, టీడిపి సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, ధర్మపురం గోపాల్, ఖాసిం వలి, చిన్న రాముడు, డబ్బా ఈరన్న, రాగప్ప, జనసేన ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర – ఆస్పరి: మండల కేంద్రంలోని స్థానిక అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేర నివారణ వ్యూహాలపై తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్న ఆయన వీలైనంత త్వరగా కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును, వారి సమస్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో పోలీసులు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా వారిలో చైతన్యం కలిగిస్తున్నామని అన్నారు.

వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలని, యుఐ కేసులు తగ్గించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలని సీఐ, ఎస్ఐ లకు సూచించారు.

సీపీఐ(ఎం) రాజగోపాల్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : సీపీఎం నాయకులు రాజగోపాల్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం ,నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అన్నారు. మంగళవారం వన్ టౌన్ లోని పూల బజార్ దగ్గర ఉన్న రాజగోపాల్ ఇంటికి ఆయన బౌద్ధకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం)లో రాజగోపాల్ దాదాపుగా 40 ఏళ్లుగా పని చేస్తూ వన్ టౌన్ ఏరియాలోని హమాలి, పేద మధ్య తరగతి ప్రజల సమస్యలపై మరణించే నాటి వరకు వారి సమస్యల కోసం పనిచేసిన నాయకుడని కొనియాడారు. పార్టీలో కర్నూలు కార్పొరేషన్‌లో వార్డు కార్పొరేటర్‌గా పనిచేపి వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు.

సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-ఆలూరు : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యేవాన్ని అన్నారు. అప్రమత్తంగా ఉంటే వాటి బారి నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, ఓటిపిలు షేర్ చేయవద్దని అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలతో తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కలశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సబ్ కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర – నందవరం: నందవరం మండలంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పర్యటించారు. మంగళవారం నందవరంలోని సర్వే నెంబర్ 544లో 5.81 ఎకరములు భూమిని 22ఏ(1) తొలగించుటకు పొలాన్ని పరిశీలించి, హాలహర్వి సర్వే నెంబర్ 407లో ఇంటి స్థలాల విషయమైన స్థలాలను పరిశీ లించారు. భూ సర్వేకి సంబంధించి పైలెట్ గ్రామమైన నది కైరవాడిలో రీసర్వే పలు సూచనల, పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.శ్రీనివాసులు, డిటి శశిధర్ రావు, సర్వే డిటి మహేష్, ఆర్ఐ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర – ఓర్వకల్లు : మండలపరిధిలోని సోమయాజులపల్లె క్రాస్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు నుంచి వస్తున్న కారు బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లెకు చెందిన మహబూబీ (45) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త షేక్షావలి తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

మాల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన చింత సురేష్ బాబు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్‌ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మంగళవారం కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా స్థానిక బిర్లా గేట్ సమీపాన అతిథి హోటల్‌లోని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

CHANGE OF NAME & DOB

I, **Muppasaki Bazaru, S/o Muppasaki Danamaiah**, residing at 2-111, Ulindakonda Village, Ulindakonda Mandal, Kurnool District, Andhra Pradesh, 518218. My Name, Surname and Date of Birth changed from **Muppasaki Bazaru, 15-June-1993** (old Name & Date of Birth) change to New Name: **Muppasani Bhoomi Nath, S/o Muppasani Danamaiah, 15-June-1994** (New Date of Birth) Notary by : P. VARAPRASADA RAO, M.A., LLB.. ADVOCATE & NOTARY Appointed by Govt. of A.P. H.No: 78-4-98, Vittal Nagar, KURNOOL - 518002, A.P

శ్రీశైలానికి పాదయాత్ర చేసిన కర్ణాటక భక్తులు

విశాలాంధ్ర-హెూళగుంద: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు మంగళవారం పాదయాత్ర చేపట్టారు. కర్ణాటక భక్తులకు హెూలగుందలో శ్రీశైల మల్లికార్జున స్వామి సేవాసమితి ఆధ్వర్యంలో కర్ణాటక భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం తెల్లవారు జామున 4 గంటలకు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానంతో పాటు కర్ణాటక భక్తులకు మంచినీరు, మజ్జిగ, అరటిపండు, పంపిణీ చేశారు. స్థానిక వెంకటేశ్వర స్వామి మెడికల్ స్టోర్ యజమాని సిద్ధమల్ల కర్ణాటక భక్తులకు ఉచిత వైద్య చికిత్స అందించి మందులను పంపిణీ చేశారు. కర్ణాటక భక్తులు సిద్దేశ్వర స్వామి, సాయిబాబా, మారమ్మ, సుంకులమ్మ దేవిలను దర్శించుకుని పాదయాత్ర చేపట్టారు. సిరిగేరి, కొంచగేరీ, కురుగోడు, ముద్దటనూరు తదితర ప్రాంతాల నుండి దాదాపు 300 మంది కర్ణాటక భక్తులు పాదయాత్ర చేశారు భక్తులకు శివాలయాలు కిటకిటలాడాయి. పాదయాత్రలు అలసిపోయిన భక్తులు చెట్ల వద్ద కూర్చొని సేదా తీర్చారు. పాదయాత్రలో భక్తులు వడదెబ్బ సోకకుండా ముంజాగ్రుత చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ న్యూటన్ కోరారు. వడదెబ్బకు గురైన వారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే వైద్య చికిత్స అందిస్తామని అన్నారు. ఎండలో పాదయాత్ర చేయకుండా ఉదయం , సాయంత్రం పూట పాదయాత్ర చేపడితే ఎంతో బాగుంటుందని అన్నారు.

ఘనంగా తాలూకా స్థాయి గిరక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర – కోసిగి: కోసిగిలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని మంత్రాలయం నియోజకవర్గం తాలూక స్థాయి గిరక పోటీలు మంగళవారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు రెడ్డి ఘనంగా ప్రారంభించారు. మంత్రాలయం టిడిపి ఇంచార్జీ ఎన్.రాఘవేంద్రారెడ్డి సహకారంతో కోసిగికి చెందిన యువ రైతుల ఆధ్వర్యంలో రెండో ఏడాది కూడా కోసిగిలోని బుగేని చెరువు సమీపంలో తాలుకొస్తాయి గిరక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున రైతులు యువకులు ప్రజలు పాల్గొన్నారు. నాలుగు మండలాల నుంచి సుమారు 13 జతల వృషభాలు గిరక పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి విజేతగా పెద్దకడబూరు మండలం హెచ్.మురమణి గ్రామానికి చెందిన రైతు వెంకటేష్‌కు చెందిన వృషభలు 3,176 అడవులు, మొదటి స్థానం సంపాదించి రూ.20వేల నగదు బహుమతిని మంత్రాలయం టిడిపి ఇంచార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తరఫున టిడిపి యువ నాయకులు భీమేష్ అందజేశారు. షీల్డ్ రైతు వెంకటేష్ అందుకున్నాడు. రెండవ బహుమతి హనుమాపురం గోవిందు రైతుకు చెందిన వృషభలు 3017 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.15వేలు గెలుచుకున్నాయి. వీరికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి నగదు బహుమతి అందజేశారు. లక్ష్మారి మోరయ్య గౌడ్ చెందిన వృషభాలు 2,816 అడవులు లాగి రూ.10 వేలు, పల్లెపాడు రామిరెడ్డి, నాడిగేని చిన్న తాయన్న అందజేశారు. మోరయ్య గౌడ్ మూడో బహుమతి అందుకున్నారు. కడయ్య, నరసయ్య, అయ్యన్నకు చెందిన వృషభాలు 2,707 అడవులు లాగి నాలుగో బహుమతి రూ.5 వేలు నాడిగేని అయ్యన్న నాకు బహుమతి అందజేశారు. పెండేకల్ బసయ్య రైతుకు చెందిన వృషభాలు 2659 అడుగులు లాగి రూ.3వేలను ఐదవ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి తోవి రామకృష్ణ, వక్రాని వెంకటేష్, నాడిగని చిన్న తాయన్న, అయ్యన్న, రణతిక్కన్న,ఉసేని, ఈరేష్, లక్ష్మారెడ్డి, వీరయ్య, తాయన్న, సొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లెల్సీ కాలువ గట్టుపై చెత్తాను తొలగించాలి

విశాలాంధ్ర- హెూళగుంద: తుంగభద్ర దిగువ కాలువ గట్టుపై వేసిన చెత్తాచెదారాన్ని తొలగించాలని వైసీపీ నాయకుడు కృష్ణయ్య, ఎంపీటీసీ మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వైసీపీ నాయకుడు కృష్ణయ్య మాట్లాడుతూ చెత్తతో పాటు కోళ్ళ ఈకలు, కోళ్ల వ్యక్తపదార్థాలను వేయడం వల్ల గట్టు పరిసర ప్రాంత మంతా దుర్వాసనంగా ఉందని వాపోయారు. కోళ్ల వ్యర్థ పదార్థాలు, చనిపోయిన కుక్కలు, కోళ్లు, పందులను కాలువ గట్టుపై వేయడం వల్ల ప్రజలు తిరగలేక పోతున్నారన్నారు. గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకుని కాలు గట్టుపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచితే ప్రజల ఆరోగ్యం మెరుగుపడు తుందన్నారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సమాధానం ఇస్తూ కోళ్ల అంగళ్ళ యజ మానులకు కౌన్సిలింగ్ ఇస్తామని గట్టుపై ఎలాంటి చెత్తచెదానం లేకుండా పారిశుధ్య సిబ్బంది ద్వారా తొలగిస్తామని అన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర – రుద్రవరం: పశు సంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమణయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పశువైద్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పోషించుకుంటున్న మూగజీవాలకు జబ్బుచేసి వైద్యశాలకు వస్తే సత్వరమే వైద్య సేవలను అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. మూగ జీవాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విధులకు దుమ్మా కొట్టే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

దిశ చట్టాలపై విద్యార్థినీలకు అవగాహన

విశాలాంధ్ర-పాణ్యం : దిశా చట్టాలపై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ కుమార్ అన్నారు. మండలంలోని సుగాలిమిట్ట సమీపంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు మంగళవారం నంద్యాల మహిళ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ కుమార్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పిడతల దానం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిశా చట్టాలైన విద్యార్థినిలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ర్యాగింగ్, లైంగిక, వరకట్న వేధింపులు, గృహహింస, పాల్పడినట్లయితే 112 నెంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలు విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, పాఠశాలకు సిసి రోడ్లు వేయించాలని విద్యార్థిని విద్యార్థులు వారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ వీరేష్,మాల మహానాడు రాజేంద్ర పాల్గొన్నారు.

ఆదివాసీ ఎరుకుల మహిళకు వైస్-ఛాన్స్‌లర్ పదవి ఇవ్వడం హర్షనీయం

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: ఆదివాసీ ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన ప్రసన్నశ్రీకి వైస్ చాన్సలర్ పదవి రావడం గర్వకారణం అని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ఒక ఆదివాసీ ఎరుకుల మహిళకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అత్యున్నత మైన ఉపకులపతి పదవిని అందించడం అభినందనీయమని, ఆమె ఆదివాసీ తెగలపై, అదివాసి సమాజం సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై, ఆదివాసీ భాషలపై అనేకమైన పరిశోధనలు చేశారని తెలిపారు. ఆదివాసి ఆదిమ జాతి తెగలలో లిపి లేక అంతరించిపోతున్న భాషలకు లిపి కనుగొన్న మొదటి మహిళా ఆచార్యులన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరాజు, నాయకులు ఉపేంద్ర, దత్తు, రవి పాల్గొన్నారు

బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారుల అర్హత పత్రాలు పరిశీలన

విశాలాంధ్ర – శిరివెళ్ల: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఈనెల 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 19వ తేదీ బుధవారం ఎంపీడీఓ కార్యాలయానికి ఉదయం 10 గంటల సమయానికి హాజరు కావాలని ఎంపీడీఓ సి.శివమల్లేశ్వరప్ప తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లా వెనుకబడిన తరగతుల ఉపాధి కల్పన కార్పోరేషన్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలియజేసేలా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో నిర్వహించే సమావేశానికి సంబంధిత అర్హత గల పత్రాలను తీసుకొని హాజరుకావాలని ఎంపీడీవో తెలియజేశారు.

ఎరువులను తగిన మోతాదులో వాడాలి

విశాలాంధ్ర – వెలుగోడు: పట్టణంలోని స్థానిక ఎరువుల డీలర్ల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తానని, ప్రస్తుతం వరి పంట పిలక నుండి కంకి దశలో ఉన్నందున రైతులకు ఎకరానికి ఒక్క బస్తా సగటున ఒక రైతుకు 5 బస్తాల వరకు మాత్రమే యూరియా ఇవ్వాలని ఏఓ డీలర్లను హెచ్చరించారు. మండలం అబ్దుల్లాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు పొందడానికి భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని 11 అంకెల విశిష్టత సంఖ్యను పొందాలని ఏఓ తెలిపారు.

సమగ్ర ఎరువుల యాజమాన్యం ఎంతో మంచిది

విశాలాంధ్ర – చాగలమర్రి : సమగ్ర ఎరువుల యాజమాన్యం మంచి నేల పాడవకుండా కాపాడవచ్చునని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మంగళవారం మండలంలోని మద్దూరు రైతు భరోసా కేంద్రం నందు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మొక్కజొన్న,వరి మరియు సజ్జ పంటలలో సమతుల్య ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

చలివేంద్రాలు ప్రారంభించండి

విశాలాంధ్ర- హెూళగుంద: స్థానిక స్టాండ్‌లో, వాల్మీకి సర్కిల్, ఎమ్మార్వో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద చలివేంద్రాలు ప్రారంభించాలని ప్రజలు మంగళవారం డిమాండ్ చేశారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉండటంతో నీటి దాహం ఎక్కువగా ఉందని, దీనికోసం బస్టాండ్‌లో ప్రయాణికులు నానా అవస్థలు పడి నీటిని తాగుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి తాగునీరు లేకుండా పోయాయని, అందుకోసం తాసిల్దార్ కార్యాలయం వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కాలేజ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేస్తే ఆదోని, ఆలూరు వెళ్లే ప్రాంతాల ప్రజలకు నీటి దాహాన్ని తీర్చినట్లు అవుతుందని అన్నారు. గతంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ఆయా కూడలిలో చదివేంద్రాలు ప్రారంభంంచి, నీటి దాహాన్ని తీర్చారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వెంటనే చలివేంద్రాలు ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

భూ రీ సర్వే పకడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర – రుద్రవరం: ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని బీరవోలు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీశైలంకు వెళ్లే పాదయాత్రేకులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలో శ్రీశైలం కు వెళ్లే పాదయాత్రలకు ఫార్మసిస్ట్ కృష్ణయ్య అలియాస్ కిట్టు, ప్రాథమిక చికిత్స వైద్యులు డాక్టర్ నాగేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోనెగండ్ల సీఐ గంగాధర్, ఎమ్మిగనూరు ఎల్ఐసి మేనేజర్ పులి నాయక్, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు అనంతరం సిఐ గంగాధర్ పూజా కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరానికి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మసిస్ కృష్ణయ్య వారి బృందం కలిసి ముఖ్య అతిథులకు ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో 41 రోజులు కఠోర దీక్షలు చేసి ఎండలో కాలినడకతో శ్రీశైలం కు వెళ్లే భక్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు భక్తితో భక్తులు దేవుని కృప కోసం పాదయాత్రతో శ్రీశైలం కు చేరుకుంటారని, ఇలాంటి వారికి సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబుదని, ఎల్ఐసి ఏజెంట్ రంగస్వామి, మహేష్, రామచంద్రారెడ్డి, దోమ నాగరాజు, ఏపీ మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ దోమ విమల పాల్గొన్నారు.

మండలంలో జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎడ్యుకేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ విభాగం వారి ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి సర్టిఫికెట్ కోర్సు పై అంగనవాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమంను మండల విద్యాశాఖ అధికారులు అనురాధ, న్యాంతుల్లాలు జ్యోతి ప్రజల్వన చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో అంగనవాడి కేంద్రాల టీచర్లకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. జ్ఞానజ్యోతి శిక్షణ వారికి పునాదిలాంటిదన్నారు. అభ్యసనను బలోపేతం చేయటం, పిల్లలు ఆటలు, పాటలు ద్వారా అభ్యాసన చేయడం, తల్లితండ్రులకు సమాజం భాగస్వామ్యం, తదితర అంశాల పై కోర్సు డైరెక్టర్ పాఠశాల హెచ్ఎం ఐడికే శాస్త్రి, అవగాహన కల్పించారు. డిఆర్‌పిలు మాబుహుసేన్, రవిశంకర్ రెడ్డిలు, ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, సిఆర్‌పిలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర – హెూళగుంద: విద్యార్థిని విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకెళ్లాలని మండల విద్యాధికారి జగన్నాథం అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన హెూలగుందలో అంబేద్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, మరియు వరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు హాస్టల్లో సౌకర్యాల గురించి విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయి మేము ఇక్కడ సంతోషంగా ఉన్నాము విద్యార్థులు చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు కాసేపు విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులకు సలహాలు సూచనలు చేస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇప్పటినుండి మంచి లక్ష్యంతో ముందుకెళితే సాధ్యపడనిది అంటూ ఏదీ లేదన్నారు. పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయితే స్వయంగా నేనే మిమ్మల్ని గుర్తించి బహుమతులు ప్రధానం చేస్తానని ప్రోత్సహించారు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, గత వారంలో జరిగిన ఆట పోటీల్లో గెలపొద్దిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్ నాగరాజు, సిఆర్‌పిలు ఎం.లక్ష్మప్ప. తుకారం, రేణుక, సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు దుర్గయ్య సోహెబ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర – ప్యాపిలి: తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిందని, రైతులకు సబ్సిడీలతో పథకాలను అమలు చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మా ప్రభుత్వం తరపున రైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మాధవరం గ్రామంలో రైతులు ఎమ్మెల్యేను తమ చెరువుకు నీళ్ల నింపాలని, గ్రామంలో తాగునీటి సమస్య జటిలంగా ఉందని ఆయన దృష్టికి తీసుకపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాధవరం స్వామి, రాము, సర్పంచ్ లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి, ప్యాపిలి టిడిపి నాయకులు నారాయణమూర్తి, చందపల్లె లక్ష్మీనారాయణ, ఖాజా పీర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి కార్యక్రమంపై శిక్షణ



విశాలాంధ్ర – ఆళ్లగడ్డ: పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు శోభా వివేకవతి, గంగాధర్ ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శోభ వివేకవతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞానజ్యోతి 120 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలందరికీ విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలను 6 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి తొట్టెను నిర్మించండి

విశాలాంధ్ర-హెూళగుంద: స్థానిక ముదేగౌడ ఆవరణలో వేసిన మంచినీటి బోరుకు తాగునీటి తొట్టెను నిర్మించాలని టిడిపి నాయకులు వై.నాగరాజా, కాలనీవాసులు మంగళవారం డిమాండ్ చేశారు. ఎల్ఎల్‌సి కాలువలో నీరు ఉన్నంత వరకు కుళాయి ద్వారా నీరు సరఫరా అవుతుందన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని ఆవేదన చెందారు. మంచినీటి బోరుకు తాగునీటి తొట్టెను నిర్మిస్తే భక్తులకు, ప్రజలకు, విద్యార్థులకు ఎంతో అనుకూలమవుతుందన్నారు. చేతి పంపు వల్ల ప్రజలు నాన అష్ట కష్టాలు పడి మంచి నీటిని తీసుకో వెళుతున్నారని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వెంటనే త్రాగునీటి తొట్టెను నిర్మిస్తే వేసవికాలంలో నీటి కష్టాలు తీరుతాయని టిడిపి నాయకుడు వై.నాగరాజ విజ్ఞప్తి చేశారు.

ఆధ్యాత్మిక వారసత్వ సుసంపన్నమైన దేశం భారతదేశం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : స్థానిక శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ ఏజీఎం శివనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివనాగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు రామకృష్ణ డిగ్రీ కళాశాల అనే పేరు ఉండటం చైర్మన్ రామకృష్ణారెడ్డికి రామకృష్ణ పరమహంస పైన ఉన్న భక్తి వలన అదృష్టం కొద్ది చైర్మన్ పేరు కూడా రామకృష్ణారెడ్డి కావడం ఆపేరే కళాశాలకు పెట్టడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, హిమబిందు, వసంతరావు, శ్రీకాంత్, నిర్మల జ్యోతి, మద్దిలేటి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్లభాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – ఆదోని రూరల్: పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అబిదా బేగం, నూర్ భాషాలను శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ముందుగా విద్యార్థులు చేసిన ఆంగ్ల భాష నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన నైపుణ్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆంగ్ల బాషా పట్ల ప్రతి విద్యార్థి మక్కువతో చదవాలని, ముఖ్యంగా ఆంగ్ల భాష మాట్లాడగలిగే విధంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఆంగ్ల భాషపై వ్యవస్థలు నడుచుకుంటున్నాయని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురురాజా, ఇందిరా, ప్రియాంక, ప్రమీలమ్మ, మధుసూదన్ రావు, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర – పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలకు 6 రోజుల శిక్షణా కార్యక్రమం మండల విద్యాధికారిణి సువర్ణల సునియం, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను ఎలా నేర్పించాలో తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీపీ1 మరియు పీపీ2 విద్యను ఎలా బలోపేతం చేయాలో వివరించారు. మూడేళ్ల నుండి ఆరేళ్లలోపు గ్రూపు పిల్లలకు మానసిక బావోద్వేగా శారీరక అభివృద్ధి కోసం ఆటపాటల ద్వారా చదువును నేర్పించాలని సూచించారు. శిక్షకులు, మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ స్మార్ట్ కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర – గోనెగండ్ల: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం గోనెగండ్ల ఇన్స్పెక్టర్ ఎ.గంగాధర్, సిబ్బందితో కలిసి గోనెగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో నేను సైబర్ స్మార్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాలు గురించి, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సైబర్ క్రైమ్ జరుగు తీరును తెలిపే వీడియోలు స్క్రీన్‌పై ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణం.. కమనీయం

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలోని మూడు రాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం అత్యంత కమనీయంగా జరిగింది. స్థానిక ఆలయంలో ఉదయం నుంచే గోపూజ, గణపతి పూజ, ప్రధాన కలశ, నవగ్రహ మండపారాధన, అభిషేకాలు, జపాలు, గణపతి హెూమం తదితర పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పోటీ పరీక్షల పుస్తకాల వితరణ

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల మూన్ ఆప్టికల్స్ అధినేత పి. ఉన్నూరు సాహెబ్ మంగళవారం ప్రస్తుత పోటీ పరీక్షలు గ్రూప్స్, డిఎస్‌సి, టెట్, రైల్వే రిక్రూట్మెంట్ అవసరమగు రూ.20 వేల విలువగల నూతన పుస్తకములు కొనుగోలు చేసి నంద్యాల శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయమునకు అందజేసినట్లు గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఆర్.ఈ శ్రీధర్ అన్నారు. పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న నిరుద్యోగ యువత, పాఠకులు వీటిని ఉపయోగించుకోవాలని శ్రీధర్ ఈ సందర్భంగా కోరారు. పాఠకులు ఏవి.సుబ్బారావు, సురేంద్ర, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, ఆదినారాయణ, డి.మధు, శ్రీనివాసులు, హేమంత్, సుధాకర్ రావు, జయం ప్రకాష్ బాబు, హుస్సేనప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి పత్రాల పరిశీలన

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ: పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఈనెల 19న స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల 14 బ్యాంకు అధికారులు పరిశీలిస్తారని కమిషనర్ కిషోర్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుక బడిన తరగతుల వారు స్వయం ఉపాధి పథకాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను బ్యాంక్ అధికారులు భౌతికంగా పరిశీలిస్తారన్నారు. దరఖాస్తుదారులు తాము చేసుకున్న దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, మొబైల్ నెంబరు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకొని రావాలన్నారు.

దివ్యాంగుల్లో భయాందోళన

విశాలాంధ్ర – శిరివెళ్ల : దివ్యాంగుల సమస్యలపై నంద్యాల జిల్లా కలెక్టర్‌ని కలిసి వికలాంగుల సమస్యలు వివరించడం జరిగిందని, దివ్యాంగుల పింఛన్లు అర్హులకు తీసివేస్తే మరణమే శరణ్యమని వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జాజారి మరియ దాస్ అవేదన వ్యక్తం చేశారు. నేడు దివ్యాంగులలో భయం నెలకొందని, కొన్ని చోట్ల చనిపోవడం కూడా జరిగిందన్నారు. పర్సంటేజ్ తగ్గకుండా గత డాక్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్లపై వెరిఫికేషన్ పేరుతో పింఛన్లను తొలగించకుండా న్యాయం చేసి, ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి వివరించినట్లు వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు.